నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 14 జనవరి 2025 12 పేజీలు

## నేడే సరదాల
# సంక్రాంతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

'సంక్రాంతి వచ్చిందే తుమ్మెద.. సరదాలు తెచ్చిందే తుమ్మెద.. కొత్త ధాన్యాలతో కోడి పందేలతో ఊరే ఉప్పొంగుతంటే." ఈ పాట అందరూ వినే ఉంటారు. సంక్రాంతి పండగ మొత్తాన్ని తెలియజేసే అద్భుతమైన పాట ఇది. మనకు చాలా పండగలు ఉన్నప్పటికీ.. వాటిలో 'సంక్రాంతి' మాత్రం చాలా ప్రత్యేకం. ఏడాదిలో వచ్చే తెలుగుదనపు తొలి పండుగ. అందుకే సంక్రాంతిని గానం చేయని కవి లేడు తెలుగు నాట అని పెద్దలు అంటారు. అన్ని పండుగలలో కెల్లా ఇది పెద్ద పండగ. భోగి, సంక్రాంతి, కనుమ పేరుతో మూడు రోజుల పాటు ఈ పండగను జరుపుకుంటారు. చదువు, ఉద్యోగాల రిత్యా ఎక్కడెక్కడో స్థిరపడినప్పటికీ సంక్రాంతి పండగకు మాత్రం అందరూ సొంతూళ్లకు పయనమవుతారు. ఏ పండగకు వెళ్లినా వెళ్లకపోయినా సంక్రాంతికి మాత్రం సొంత ఊరిలోనే జరుపుకోవాలని చాలా మంది భావిస్తుంటారు. (వివరాలు లోపలి పేజిల్లో)




# తిరుమల తరహాలో నిత్యాన్నదాన సత్రం ఏర్పాటు

## - మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - పొన్నం రూ.40 లక్షలు, ఆది రూ.10 లక్షల విరాళం



**సూర్య వేములవాడ**

చిరకాల స్వప్నం రాజన్న క్షేత్రంలో నిత్యాన్నదాన సత్ర ఏర్పాటు అని మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలకు భోగి మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆరుద్ర నక్షత్రం సోమవారి పౌర్ణమి మహా పర్వదినాన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సీజన్ లో కూడా మంచి పుష్కలమైన వర్షాలు పడి, ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో, ప్రజలంతా సుఖ సంతోషాలతో తెలంగాణ సమాజం బాగుండాలని రాజన్నను మొక్కుకున్నట్లు పేర్కొన్నారు. రైతంగా బాగుంటేనే అందరూ బాగుంటారని అన్నారు. దక్షిణ కాశీ వేములవాడ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు కార్యక్రమాలను ప్రారంభించారని, ఆధి శ్రీనివాస్ గారితో పాటు నాది, ఈ ప్రాంత ప్రజల చిర కాల స్వప్నం నిత్య అన్నదాన సత్రం ఏర్పాటు చేయడం అని తెలిపారు. అన్నదాన సత్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం 35 కోట్లు మంజూరు చేస్తూ జీవో కూడా విడుదల చేశారన్నారు. 35 కోట్లతో అన్నదాన సత్రం భవన నిర్మాణానికి టెండర్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు.అన్నదాన సత్రం నిరంతరం జరగడానికి ట్రస్ట్ లో ఇప్పటికే 20 కోట్లు ఉన్నాయని, దానిని వంద కొట్లు చేసే బాధ్యత జిల్లా ప్రజా ప్రతినిధులది, ఈ ప్రాంత ప్రజలదన్నారు. అన్నదాన సత్రం కోసం మా కుటుంబ సభ్యులు ,మా అన్నదమ్ములు కలిసి 40 లక్షలు ఆ స్వామి వారి నిత్యాన్నదాన సత్రంకు విరాళం ఇస్తున్నామన్నారు. రాజరాజశ్వర స్వామి భక్తులుగా డోనర్స్ ఉంటే (మిగతా 2లో)




## బతికే ఉన్నా బాంచన్
# పింఛన్ ఇప్పించండి

- సిరిసిల్లలో వృద్ధ నేత కార్మికుని ఆవేదన
- బతికుండగానే చనిపోయినట్టు రికార్డులో నమోదు
- అధికారుల తప్పిదంతో పింఛన్ కోల్పోయిన బాధితుడు
- కాళ్లు అరిగేలా తిరిగినా కనికరించిన మున్సిపల్ అధికారులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

బతికే ఉన్నా బాంచను,పింఛను ఇప్పించండి అంటూ అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న వృద్ధ నేత కార్మికుడి ఆవేదన ఇది. సిరిసిల్ల పట్టణం (మిగతా 2లో)



# తిరుమల తరహాలో నిత్యాన్నదాన సత్ర ఏర్పాటు


*(మొదటి పేజీ తరువాయి)*

విరాళాలు ఇవ్వాలని కోరారు. దేవస్థానం పేరు మీద బ్యాంక్ అకౌంట్ లో రశీదులు తీసుకొని విరాళాలు ఇవ్వాలని సూచించారు. స్థానిక శాసన సభ్యులు, ఈవోనీ కలిసి విరాళాలు ఇవ్వచ్చని పేర్కొన్నారు. ఆ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో నిత్యాన్నదాన సత్రం విజయవంతం కావాలన్నారు. రైతులు బియ్యం, కూరగాయలు కూడా ఇవ్వచ్చని తెలిపారు. ఆది శ్రీనివాస్, నేను కలిసి హైదరాబాద్ లో దోనర్స్ ను కలుస్తామన్నారు. వేములవాడ దర్శనంలో కోడె టికెట్ , అభిషేకం టికెట్ తీసుకొని దర్శనం చేసుకున్నామని, తిరుపతి లాగా ప్రత్యేక దర్శనం చేసుకోవచ్చు కానీ టికెట్ తీసుకోవాలని తెలిపారు. బ్రేక్ దర్శనం ఆలస్యం లేకుండా త్వరత్వరగా జరుగుతుందని, మహా శివరాత్రికి సంబంధించి ఇప్పటికే శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమీక్షా సమావేశం నిర్వహించారని గుర్తు చేశారు. శ్రీశైలంలో ఉన్న మాదిరి మ్యూజికల్ ఫౌంటెన్ వేములవాడలో లార్డ్ శివ ఉండేలా చేస్తున్నామని, ధర్మపురి నుండి ఏసీ బస్సు స్టార్ట్ అయిందన్నారు. వేములవాడ నుండి కూడా ఏసీ బస్సు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.వేములవాడ బస్ స్టాప్ ను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

# బతికే ఉన్నా బాంచన్ - పింఛన్ ఇప్పించండి

*(మొదటి పేజీ తరువాయి)*

గాంధీనగర్ కు చెందిన నేత కార్మికుడు భీమనాతిని లక్ష్మీనారాయణకు నేతన్న చేయూత పథకం కింద 2014లో చేనేత కార్మికులకు ఇచ్చే పెన్షన్ మంజూరు అయింది. అప్పటినుండి ప్రతినెలా వస్తున్న పెన్షన్ గత సంవత్సరం జూన్ నుండి ఆకస్మాత్తుగా ఆగిపోయింది. బ్యాంకులో పెన్షన్ పడకపోవడంతో కంగారుపడ్డ లక్ష్మీనారాయణ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి వాకబు చేయగా అధికారులు చెప్పిన సమాధానంతో ఖంగుతిన్నారు. నువ్వు చనిపోయినట్టు మా రికార్డులో నమోదయింది. నీకు పెన్షన్ రాదంటూ వారిచ్చిన సమాధానంతో అయోమయానికి గురయ్యాడు. బాంచను నేను బతికే ఉన్నా, పెన్షన్ వచ్చేలా చూడండి సారు.. అంటూ మున్సిపల్ అధికారులను



ప్రతిమిలాడారు. దీంతో అధికారులు మరోసారి దరఖాస్తు చేసుకో పెన్షన్ ఇప్పిస్తామంటే తప్పనిసరి పరిస్థితుల్లో రెండోసారి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే గత ఆరు నెలలుగా పెన్షన్ మంజూరు చేయాలంటూ మున్సిపల్ అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినప్పటికీ ఉపయోగం లేకపోయింది. మలి వయసులో ఆసరాగా ఉంటున్న కొద్దిపాటి పెన్షన్ కూడా రాకపోవడంతో జీవితం గడవడం కష్టం అయిపోతుందని భీమనాతిని లక్ష్మీనారాయణ వాపోయారు. తాను బతికే ఉన్నప్పటికీ చనిపోయానని ఎలా అధికారులు రికార్డులో నమోదు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ కోసం మున్సిపల్ ఆఫీసు, కలెక్టర్ కార్యాలయాలతో పాటు డిఆర్డిఓ కార్యాలయంలో కూడా విజ్ఞప్తి చేశానని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినప్పటికీ తన పెన్షన్ పునరుద్ధరించబడతలేదని వాపోయాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు మొరపెట్టుకుంటున్నాడు.

# ప్రశ్నిస్తే అక్రమ కేసులా...

## - కేసులు పెట్టి బయపెట్టిస్తున్నారా...

## - ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఒక శాసనసభ సభ్యుడు ఇంకో సభ్యుడిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి బయపెట్టిస్తున్నారా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఫైర్ అయ్యారు. సోమవారం ఆయన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎమ్మెల్యే అయిన కౌశిక్ రెడ్డిని పోలీసులు లాక్కెళ్లి బయటకు తీసుకెళ్లడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఇది ఒక ఎమ్మెల్యేను అవమానించడమేనని,ఈ ఘటనతో మీ ముఖ్యమంత్రి విఫలం అయినట్లేనని అన్నారు. అంతేకాక ఎమ్మెల్యేపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నమని మంత్రులు ముగ్గురు కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక ఎమ్మెల్యేను ముగ్గురు మంత్రులు ఉండి ఎందుకు అడ్డుకోలేక పోయారు..పోలీసులు దౌర్జన్యం ఎందుకు చేయాల్సి వచ్చిందని అన్నారు. ఇంత జరుగుతున్నా ఎందుకు మంత్రులు చూస్తూ ఉన్నారు..వారు కంట్రోల్ చేయాలంటే చేయస్తుండే కదా అని అన్నారు.అధికారిక కార్యక్రమం అని పిలిస్తేనే గౌరవంతో వచ్చామని..మాట్లాడితే అక్రమ కేసులు పెట్టి బయపెట్టిస్తున్నారా...ఇప్పటికైనా మాకు సమాధానం ఇవ్వండి అని అన్నారు..ముగ్గురు మంత్రులు ఉండి తోటి ఎమ్మెల్యే పై కేసులు పెట్టిస్తారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వంలో ప్రతిపక్షాన్ని గౌరవించడం జరిగిందని..మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, డిండిగల మహేష్, గందే మహేష్, సంపత్రావు, తదితరులు పాల్గొన్నారు.

# పండగపూట విషాదం

## -రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి

## -మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలో ఆదివారం అర్ధరాత్రి తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి చెందిన ఘటన పండగ పూట పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సమీపంలోని పట్టణ ప్రధాన రహదారిపై సోమవారం తెల్లవారు జామున సింగరేణి కార్మికుడు గిన్నారావు సతీష్(32), అతని 11 నెలల కుమారుడు నవిష్ వారు ప్రయాణిస్తున్న కారు ఎదురుగా ఉన్న లారీని పోలం బండి కుట్టడంతో జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. పట్టణ చౌరస్తా సమీపంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన సతీష్, అతని భార్య కీర్తి, కుమారుడు నవిష్, యైటింక్లయిన్ కాలనీలో నివాసం ఉండే ఆత్మూరి సతీష్, అతని భార్య అనూష కలిసి ఆతుకూరి సతీష్ కు చెందిన కారులో హైదరాబాద్ కు వెళ్లారు. తిరిగి ఆదివారం రాత్రి 11 గంటలకు గోదావరిఖని పట్టణానికి వస్తున్న క్రమంలో గిన్నారావు సతీష్ కారు నడుపుతుండగా సోమవారం తెల్ల వారు జామున 3 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రోడ్ నుంచి డివైడర్ వైపు కుక్క అడ్డుగా వచ్చింది. ఈ సమయం లో కార్ నడుపుతున్న సతీష్ ఒక్కసారిగా కార్ ను ఎడమవైపు తిప్పాడు. ఆ





సమయం లో ఎలాంటి హెచ్చరికలు, పార్కింగ్ లైట్లు వేయకుండా ఆగి ఉన్న (ఎం.హెచ్ 49 ఏటి 8225) లారీ ని కారు బలం గా ఢీకొట్టింది. దీంతో కారు నడుపుతున్న సతీష్ తలకు బలమైన గాయాలు కాగా, వెనుక సీటులో ఉన్న 11 నెలల బాబు నవిష్ కు సైతం బలమైన గాయాలయ్యాయి. ప్రమాదం గమనించిన స్థానికులు 108 కు సమాచారం అందించగా, అంబులెన్సు లో అందరినీ పట్టణంలోని ధర్మాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గిన్నారావు సతీష్, అతని కుమారుడు నవిష్ లు మృతి చెందగా తీవ్ర గాయాల పాలైన ఆతుకూరి సతీష్, అనూష, గిన్నారావు కీర్తి కి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతిని సోదరుడు ఉదయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక వన్ టౌన్ సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి తెలిపారు. రోడ్లపై వాహనాలను ఇష్టం వచ్చినట్టుగా పార్కింగ్ చేయకూడదని, రోడ్లపై ఎలాంటి హెచ్చరికలు లేకుండా వాహనాలను పాటించడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయనే వాస్తవ విషయాన్ని వాహనదారులు గమనించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ చేసే వాహనాలపై చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.





# కౌశిక్ రెడ్డి ప్రవర్తన సిగ్గుచేటు

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**01 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రివ్యూ సమావేశంలో కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి సిగ్గుచేటు అన్నారు.జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్ల కౌశిక్ రెడ్డి దురుసుగా ప్రవర్తించడం దుర్మార్గం అని అన్నారు.సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథిక గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్, కేటీఆర్ ఇలాంటి సైకోలను ప్రోత్సహిస్తూ శిఖండిలాంటి రాజకీయాలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు తట్టుకోలేక ఎత్తుగడలు పన్నుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ కుట్రలతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందకుండా అడ్డుపడుతున్నారని, ప్రతిపక్ష హోదా లేకుండా చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కించపరిచారని మండిపడ్డారు.కౌశిక్ రెడ్డి రివ్యూ సమావేశంలో కాంగ్రెస్ నాయకులపై చేసిన గొడవ తీరును ఖండిస్తూ, ఇలాంటి ప్రవర్తన వల్ల హుజురాబాద్ ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు బాధపడుతున్నారని అన్నారు. ఇలాంటి వ్యవహారాలకు పాల్పడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఇలాంటి సైకోలను అదుపులో పెట్టకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తోటి ఎమ్మెల్యే ఇప్పటికైనా పాడి కౌశిక్ రెడ్డి ముక్కు నెలకు రాసి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.మీరు ఇటుకలతో కొడితే మేము రాళ్లతో కొడతాం. మా నిబద్ధతను, సౌమ్యతను అలుసుగా తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలుతో ప్రజల్లో రైతుల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వాగ్దానాలపై నిబద్ధత చూపుతూ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. పాడి కౌశిక్ రెడ్డి పార్టీ ఫిరాయింపులపై చరిత్ర తెలుసుకొని మాట్లాడాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్, టిడిపి తదితర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని ప్రతిపక్ష హోదా లేకుండా చేసిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్లో ఇతర పార్టీలు స్వచ్ఛందంగా చేరితే తట్టుకోలేక అక్కసు వ్యక్తం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు.పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరుపై స్పీకర్కు , డీజీపీకి ,కరీంనగర్ పోలీస్ కమిషనర్కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి నిలబడతామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com





# అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

- ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు
- కాలువలు తవ్వకుండానే ప్రాజెక్టు పూర్తిచేశామనడం సిగ్గుచేటు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా

**సూర్య కోనరావుపేట**

పదేళ్లలో మీరు చేసిన అభివృద్ధి, ఏడాదిలో మేము చేసిన అభివృద్ధి పై మండల కేంద్రంలో అంబేద్కర్ సాక్షిగా బహిరంగ చర్చకు బీఆర్ఎస్ నాయకులు సిద్ధమా అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. సోమవారం కోనరావుపేట మండలం ధర్మారంలోని మల్కపేట రిజర్వాయర్ పంప్ హౌస్ వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల అధికారంలో ఉండి ప్రాజెక్టుల పేరుతో దోచుకు తిన్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. మల్కపేట ప్రాజెక్ట్ పనుల పేరుతో ఎంతోమంది బీఆర్ఎస్ నాయకులు ప్రాజెక్టు ఇసుకను మట్టిని అమ్ముకొని దోచుకు తిన్నారన్నారు. పదేళ్లలో ఎవరెవరు ఎంత దోచుకున్నారో



ప్రతిదీ ఆధారాలతో సహా బయట తొందర్లోనే పెడతామని హెచ్చరించారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసును విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అధికారంలో ఉండి కూడా ప్రాజెక్ట్ కాలువలను తవ్వకుండా ప్రాజెక్టు మేమే పూర్తి చేశాం అనడం సిగ్గుచేటన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మరోసారి తగిన బుద్ధి చెబుతారని, ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు తీరు మార్చుకోవాలని, మా కార్యకర్తలకు ఓపిక నశిస్తే ఒక్క బీఆర్ఎస్ నాయకుడు కూడా బయట తిరిగలేరని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడండి కానీ పొద్దున లేస్తే లేనిపోని ఆరోపణ చేస్తూ విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు వెంకన్న,లింబయ్య,ప్రభాకర్, నాగభూషణం,అజీమ్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్, బీసీ సెల్ కార్యదర్శి శంకర్ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, వీరవేని తిరుపతి యాదవ్,నుగూరి గణేష్,బొర్ర రవీందర్, సదానందం, కాశీరాం,రమేష్ రెడ్డి, పల్లె రవీందర్ రెడ్డి,జగిడి బాపురెడ్డి,అసరి అంజయ్య, కుంట శ్రీనివాస్, పెంతల శ్రీనివాస్, అతికం శ్రీనివాస్, కార్తిక్ గౌడ్,వినయ్ గౌడ్,జాప నాగయ్య, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణోత్సవం

**సూర్య కోనరావుపేట**



అంగరంగ వైభవంగా రంగనాథస్వామి కల్యాణోత్సవం జరిగింది.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బోగీ పండుగ పురస్కరించుకొని సోమవారం గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణోత్సవం వేద మంత్రోచ్ఛరణలతో అంగరంగ వైభవంగా కనుల పండుగగా సాగింది.ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు,సునీల దంపతులు సతీసమేతంగా పాల్గొని అమ్మవారి కళ్యాణాన్ని వేద పండితుల వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్టు పంపిణీ


**సూర్య బోయినపల్లి**




సోమవారం తడ గొండ గ్రామ బిజెపి శాఖ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్టు పంపిణీ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ క్రికెట్ కిట్టు అందజేయగా బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బూత్అధ్యక్షులు సింగరి వెంకటేష్, ఎడపల్లి చంద్రయ్య, నాయకులు మినుకుల శ్రీనివాస్, గోగురి దామోదర్ రెడ్డి, రేండ్ల మహిపాల్, బుర్ర జలంధర్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**





ధనుర్మాసంను పునస్కరించుకొని శ్రీ శాల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.సోమవారం శ్రీ శాల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల సమక్షంలో శ్రీ రంగనాథ గోదాదేవి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణానికి మహిళలు భారీగా తరలించారు.మహిళలు మంగళహారతులతో వచ్చి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు.ఈ ఉత్సవాల్లో చిన్నారుల నృత్య ప్రదర్శన భక్తులను కనువిందు చేసింది.ఈ సందర్భంగా దేవస్థానం వారు అన్నదాన కార్యక్రమాన్ని చేశారు.

## నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్‌కు సన్మానం

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త జాతీయ నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్‌కు సోమవారం మా అనాథ అభాగ్యుల వృద్ధాశ్రమంలో మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యూత్ సభ్యులు ఆత్మీయ సన్మానం ఘనంగా చేశారు.

## ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గానికి సన్మానం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం పద్మానగర్ గ్రామం ఆదర్శ క్లబ్ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన నూతన పాలకవర్గం అధ్యక్షుడు మోర శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు దుబ్బాక రాజు, ప్రధాన కార్యదర్శి రెడ్డి రాజశేఖర్,కోశాధికారి గాధగోని సాగర్,సహాయ కార్యదర్శి గ్యాదవేని మధు,లీగల్ అడ్వైజర్ వెంగళ శ్రీనివాస్,ముఖ్య సలహాదారు సామల గట్టులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆదర్శ క్లబ్ అధ్యక్షుడు మొర కిరణ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేయడంలో వారదులుగా పాత్రికేయుల వృత్తి ఎంతో గొప్పదని ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ క్లబ్ ఉపాధ్యక్షులు వేముల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మంగళపల్లి విజయ్, కోశాధికారి అన్నల్దాస్ చంద్రశేఖర్,సహాయ కార్యదర్శి వెల్దండ శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శి మచ్చ శ్రీనివాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

**సూర్య కోనరావుపేట**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోనరావుపేట మండల బిజెపి అధ్యక్షుడు మిర్యాయాల్కర్ బాలాజీ అన్నారు. నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు కార్యకర్తలు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త ఇప్పటినుంచి బూత్ స్థాయిలో వాటిని బలోపేతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి పల్లం అన్నపూర్ణ పలువురు నాయకులు బాలాజీని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు భైరగోని సురేష్ గౌడ్, నాయకులు జితేందర్ రెడ్డి, వామన్, చింతల పర్శరాములు, దుర్గం తిరుపతి, వెంకటేష్, కుమ్మరి దిలీప్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**సూర్య వేములవాడ**



వేములవాడ నియోజకవర్గ ప్రజలు సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని, కుటుంబసభ్యులతో కలిసి సుఖ సంతోషాలతో జరుపుకోవాలని సూచించారు. రాజన్న ఆశీస్సులతో ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి,పాడి పంటలు సమృద్ధిగా పండి,ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నారు.

## ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య మేడిపల్లి**



ఉమ్మడి మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ల చేతులమీదుగా సోమవారం రోజు ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజలను నిరంతరం చైతన్య పరుస్తున్న పాత్రికేయ మిత్రులకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మండల ప్రజల యొక్క సమస్యలను పత్రికాముఖంగా ప్రభుత్వానికి ఎల్లవేళలా తెలియజేస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలు అందేవిధంగా కృషిచేస్తున్న పత్రికా మిత్రులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ చింతకింది లక్ష్మీ పతి,ప్రధాన కార్యదర్శి మార్గం మహేష్,వైస్ ప్రెసిడెంట్ లు పుల్లూరీ దేవయ్య,ఎం డీ రహీం,కోశాధికారి వెల్మలాపెల్లి చిరంజీవి,గౌరవ అధ్యక్షులు ఏదులాపురం దయాకర్,పుప్పాల రాం రెడ్డి,కార్యవర్గ సభ్యులు మామిడి ఆంజనేయులు,పల్లి గణేష్,బక్కురి నరేష్,ఎం డీ రఫీ,నీలగిరి ప్రవీణ్ రావు,అందే అశోక్,దొమ్మాల ప్రేమ్ కుమార్‌లు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ ఆరుద్ర నక్షత్రం పౌర్ణమి సందర్భంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న మా ఇంటి ఇలవేల్పు అని అన్నారు.హైదరాబాద్ నుండి వచ్చే భక్తులు రాత్రి వచ్చి ఇక్కడే బస చేసి, ఉదయం దర్శనం చేసుకున్న తరువాత కొండగట్టు, ధర్మపురి దర్శనం చేసుకుంటారని, అందువల్ల రాజన్న క్షేత్రాన్ని టూరిజం కారిడార్‌గా ప్రకటించాలని అభిప్రాయపడ్డారు.కేంద్ర ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కితాబు పలికారు.

## బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**సూర్య బోయినపల్లి**



బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్ఎంపీ భవన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాములు అధ్యక్షతన బీజేపీ బోయిన్పల్లి మండల శాఖ తాజా మాజీ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి పదవి వీడ్కోలు సందర్భంగా బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకుల సమక్షంలో సన్మాన కార్యక్రమం నిర్వహించరు.భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన ఉదారి నరసింహ చారికి మండల శాఖ తరపున శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పదాధికారులు, మోర్చాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

# సంస్కృతి మేళవించే పండుగ సంక్రాంతి

**- ఆర్డీవో మధుసూదన్**

**సూర్య జగిత్యాల**



మన సంస్కృతి,సంప్రదాయాల మేళవించే పండుగ సంక్రాంతి అని జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్ అన్నారు.తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి పండుగల సందర్భంగా గత వారం రోజులుగా ముగ్గుల పోటీలు,వేగపు నడక, చదరంగం,క్యారం పోటీలు ,వయోవృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. కౌన్సెలింగ్ కేంద్రం ఆవరణలో పోటీల్లో గెలిచిన విజేతలకు, విశిష్ట సీనియర్ సిటీజెన్లకు, మహిళలకు జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవో చేతుల మీదుగా బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నాటి కాలపు ఆత్మీయతలను, అనుబంధాలను పెంచడానికి సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సంబరాలను నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్‌లు వయోవృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తుండడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఐసిఐసిఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ శ్రావణి,పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ ఆలేఖ్య,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, రాజ్ గోపాల చారి, బి.కరుణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి జి.రాజ్ మోహన్, కార్యదర్శి సౌదాల కమలాకర్, కోశాధికారి వి.ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు ఎం.స్వామి, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మల్యాల అధ్యక్షుడు దేవా రెడ్డి,మేడిపల్లి అధ్యక్షుడు గోవర్దన్ రావు,కథలపూర్ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు,కార్యదర్శి అల్లూరి బాపు రెడ్డి, మహిళా జేఏసి నాయకురాళ్లు గంగం జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి, సీనియర్ సిటీజేన్స్ నాయకురాళ్లు విజయ లక్ష్మి, దేవేంద్రమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనా పేరుతో విధ్వంస పాలనా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య గొల్లపల్లి**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో విధ్వంస పాలన చేస్తుందని గొల్లపల్లి బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు.గొల్లపల్లి మండల కేంద్రంలో పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాజీ జెడ్పిటీసీ, మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల జలంధర్ మాట్లాడుతూ యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి, మాజీ శాసన సభ్యులు పైల్ల శేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసి పార్టీ కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం చేసి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిల చిత్ర పటాలను పగులగొట్టడం హేయమైన చర్య అన్నారు. అలాగే కరీంనగర్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో పాటు,పార్టీ మారిన జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ ని ప్రశ్నించినందుకు సమావేశం నుంచి పోలీసుల తో బయటకు పంపించి అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ పజా పాలన పేరుతో విధ్వంస పాలన చేస్తున్నదని, హామీలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతూ ప్రతిపక్షాన్ని అనగ దొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శ్రీరామ్ సాగర్ లో పుష్కలంగా నీరు ఉన్న సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కెసిఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్ళు ఎత్తిపోస్తే రైతులకు సాగునీరు అందేదని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతు భరోసా ఇవ్వలేదని,పూర్తి స్థాయి రుణమాఫీ చేయలేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ చేయాలని,రూ.15000 రైతు భరోసా ఇవ్వాలని, భూమి లేని నిరుపేదలకు రూ.12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపిపి కంపెల్లి హన్మండ్లు, మాజీ రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు అశోక్ రావు, సింగల్ విండో ఉపాధ్యక్షుడు నవ్వ తిరుపతి, మాజీ ఎంపిటీసీ గొలి గంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఏడమల మల్లారెడ్డి, నాయకులు గుడ్ల పెద్దన్న,సిద్దెంకి మల్లారెడ్డి, కలకోట సత్యం, రత్నం, బోజనపు శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొమల్ల జలంధర్, పార్టీ మీడియా కన్వీనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణం

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళ వారం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శ్రీ గోదాదేవి రంగనాథ కళ్యాణం అర్చకులు బీరునంది నరసింహాచారి, శ్రీనివాసాచార్యుల వైదిక నిర్వహణలో అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం తిరుప్పావై సేవా కాలం అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు దంపతులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి సరోజన, ఆలయ ఈవో విక్రం, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, కౌన్సిలర్లు ఏం బేరి నాగభూషణం, పుప్పాల ఉమాదేవి ప్రభాకర్, శీలం విజయ వేణుగోపాల్, తిరుమల గంగాధర్, భక్తమండలి సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో దాడులు సరికావు

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

**సూర్య పెగడపల్లి**



శాసనసభ్యులు పరస్పరం దూషణ దాడులు ప్రజాస్వామ్యంలో సరికావని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో సత్యం మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి కార్యాచరణ, ప్రణాళిక సమీక్ష సమావేశంలో ప్రజలకు కావాల్సిన అభివృద్ధి గురించి చర్చించకుండ నీదేం పార్టీ అంటే నీదేం పార్టీ హుజురాబాద్ జగిత్యాల ఎమ్మెల్యేలు చేయచేసుకోవడం వ్యక్తిగత దూషణలు చేసుకోవడం చూస్తే వారు ఎమ్మెల్యేల లేదా వీధిరౌడీల అనే అనుమానం కలుగుతుందని మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవడంలో కాంగ్రెస్, బిఆరెస్ పార్టీలు దొందూ దొందేనని ఏద్దేవా చేశారు. గతంలో బిఆరెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ బిఆరెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటుందని రెండు పార్టీలు ఒకటేనని అన్నారు. ఇలాంటి విధానాలకు స్వస్తి చెప్పి నైతిక విలువలతో కూడిన రాజకీయాలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, కూన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గోదాదేవి కల్యాణం

**- పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ఆలయ అర్చకులు అధికారులు గోదాదేవి రంగనాథుల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా నిర్వహించిన ఈ కల్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సోమవారం హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో కలిశారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిన్న కరీంనగర్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పై చర్చించే సందర్భంలో ఎమ్మెల్యే హక్కులను భంగం కలిగించి నన్ను అడ్డుకొని, దుర్భాషలు మాట్లాడి, భౌతికంగా దాడి చేసి హక్కులకు భంగం కలిగించారని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు. స్పందించిన స్పీకర్ సమీక్ష సమావేశం నివేదిక తీసుకొని చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంద జగన్నాథంకు ఘన నివాళులు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి ఎమ్మార్పీఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో రాజారాంపల్లి వివేకానంద చౌరస్తాలో మాజీ ఎంపీ మంద జగన్నాథంకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్ మాదిగ పాల్గొన్నారు. అనంతరం ఎండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి మాదిగ మాట్లాడుతూ మాజీ ఎంపి మంద జగన్నాదం మరణించడం యావత్ దళిత సమాజానికి తీరని లోటు ఆయన సేవలు దళిత సమాజా అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారు. ఎస్సి వర్గీకరణ గురించి ఎనలేని సేవలు చేసినటువంటి మంద జగన్నాదం ఆత్మకు శాంతి చేకూరాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలం కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వడ్కాపురం రవి,బోయిని భూమేష్,మధు,రాజేష్,పవన్ ప్రవీణ్,మాజీ వార్డు మెంబెర్ మహేష్,వంశీ,నవీన్,సీపెల్లి ప్రవీణ్ పాల్గొన్నారు.

## గోదాదేవి రంగ నాయకుల కల్యాణ మహోత్సవం

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలోని పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి (అండలమ్మా) రంగ నాయకుల కళ్యాణం మహోత్సవం అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్దలతో గోదాదేవి రంగ నాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంపతులు దొంతుల శ్యామల తుక్కారం,మాజీ ఎంఎటీసీ ఫోనుకంటి వెంకటి, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, గ్రామభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అర్చకులు దయాత్రి లక్ష్మి నరసింహ స్వామిచార్యులు, అన్వేష్ చార్యులు, రామ లక్ష్మణ చార్యులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల డైరీ ఆవిష్కరణ

**సూర్య మెట్‌పల్లి**



2025 సంవత్సర నూతన న్యాయవాదుల డైరీని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి సోమవారం పట్టణంలోని బార్ అసోసి యేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు, జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్, న్యాయవాదులు వెంకట నరసయ్య, ఒజ్జల శ్రీనివాస్, సుదర్శన్, దయాకర్ వర్మ, గంగారాజం, ఆనంద్ గౌడ్, వెంకటేశ్వర్లు, నర్సాగౌడ్, రాజేష్ శెట్టి, రాజేశ్వర్గౌడ్, రఘు వంశీ, వేణు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 14 జనవరి 2025



# నీకు నీ కుటుంబానికి రక్షణగా హెల్మెట్ నిలుస్తుంది

## - రామగిరి ఎస్.ఐ. చంద్రకుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్స్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి విన్నూత కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా యమధర్మరాజు వేషధారణతో వాహన చోదకులు వాహనంపై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ధరించని వారు తమ వెంటనే ప్రమాదం ఉందని తెలుపుతూ, ధరించిన వారికి పూలు ఇచ్చి అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగిరి ఎస్.ఐ పెట్టం చంద్రకుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రజలు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, రోడ్డు భద్రతా చర్యలు పాటించకపోవడమే ఇలాంటి ప్రమాదాలకు ప్రధాన కారణం. రాంగ్ సైడ్ డ్రైవింగ్, రోడ్డు భద్రతా నియమాలు లేకపోవడం, చర్యలు, అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం మొదలైన వాటి వల్ల రోడ్డు ప్రమాదాల గురించి మనం ఎప్పుడూ వార్తల్లో లేదా మా స్నేహితుల ద్వారా వింటూనే ఉంటాం. చాలావరకు ప్రమాదాలు హెల్మెట్ ధరించకపోవడం వలన జరుగుతున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరు తమ కుటుంబం గురించి ఆలోచించి హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇచ్చినట్లయితే ఏదైనా జరిగితే మైనర్లపై, వాహన యజమాని పై కేసు నమోదు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా మద్యం తాగి వాహనం నడపడం చాలా ప్రమాదకరం మీతో పాటు తోటి వారికి కూడా నష్టం చేకూరుస్తుంది. వాహనం నడిపేటప్పుడు అన్ని రకాల పత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదంతో కుటుంబం చిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉందని కావున అందరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, కళాధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది శ్రీనివాస్, చంద్రమౌళి, రాజ్ కుమార్, క్లబ్ సభ్యులు శ్రీనివాస చారి, సురేష్, సింగరేణి యువ బలగం సభ్యులు క్రాంతి, సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో కొమ్ము అభిలాష్ ఆద్వర్యంలో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వివిధ రకాల రంగవల్లులు వేశారు. న్యాయనిర్ణేతలు ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిథులుగా హాజరైన జైపాల్ రెడ్డి, సాదుల వెంకటేశ్వర్లు, అనిల్ చారి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సొన్నాయిటకం రమ్య, కవిత, వాణి, తిరుమల, స్వర్ణలత, పద్మ, శ్రీలత, శ్వేత, పావని, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ఉంటే ఇంటికి... లేకపోతే స్మశానానికి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ ప్రధాన రహదారులలో సోమవారం యముడు(పాత్ర) సంచరించాడు. హెల్మెట్ ధరించిన వారిని ఆపి చేతిలో ఒక పువ్వు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. లేని వారిని ఆపి యమలోకానికి వెళ్తావని చెప్పుకుంటూ వెళ్లారు. సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖనికి చెందిన సందీప్ యముడి పాత్ర వేసి పలువురిని ఆకట్టుకున్నాడు. భద్రతా వారోత్సవాల సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్, డైరెక్టర్ గంట వెంకట రమణారెడ్డిలు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

**- రూ. 5016/-లు అందజేసిన మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు**

**- అన్న ప్రసాద వితరణ అందజేసిన అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం పంచాయతీ పరిధిలో సోమవారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాములు ప్రకాశం, ఓసీపీ-2 విశ్రాంత ఉద్యోగి రమణారెడ్డి, 13 మంది అయ్యప్ప స్వాములు కొండు వేణుగోపాల్, కెక్కర్ల మోహన్, ఏకుల సతీష్, వేగోళపు కుమార్, అబ్బ తిరుపతి, సల్పాల సురేష్, రంజిత్, కేక్కర్ల వెంకటేష్, బబ్లు, గణేష్, రాజేష్, మణికంఠ తదితరులకు ఇరుముడి కట్టారు. గ్రామ బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత రావు అన్న ప్రసాద వితరణ చేయగా, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రూ.5 వేల నగదును అయ్యప్ప లకు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,మాజీ ఎంపీటీసీ దర్ముల సంపత్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్, కాపురబోయిన భాస్కర్, మండల బీజేవైఎం అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, స్థానిక నాయకుడు వేగోళపు మల్లయ్య, సందవేణ కుమార్, దామేర శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్, కొండు వేణు మాధవ్, దర్ముల సాయి చరణ్, చిదురాల శివ శంకర, వరప్రసాద్, మహేష్, బాద్రపు రంగయ్య,గుండయ్య, ముజీబ్ భాయ్, మెడగొండ రాజన్న, ముక్కెర మణిదీప్, మేకల రమేష్, బైన సతీష్, సుంక మధుకర్, సోమేశ్, కార్తీక్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ముదిరాజు కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ముదిరాజ్ ఇంటి నుండి పోచమ్మ బోనాలతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పుర వీధుల నుండి డప్పు చప్పులతో, శివసత్తుల పూనకాలతో, ఆనంద కోలాహలముతో మహిళలు బోనాలను నెత్తిన భూని పోచమ్మ ఆలయం వద్దకు చేరి ముక్కులు చెల్లించుకున్నారు. తమ పిల్లాపాపలు చల్లంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబమంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం నాయకులు రానవేన శ్రీనివాస్, చిలువేరు శ్రీనివాస్, బంగారి రాజనర్సు, చొప్పరి మొగిలి, బంగారి లావణ్య రమేష్, రాణవేన క్రాంతి, చొప్పరి సదానందం, చెప్పాల శ్రీనివాస్, బంగారి శ్రీనివాస్, రాణవేన రమేష్, బండారి ఓదెలు, అక్కల రవి, చిలువేరు రమేష్‌తో పాటు పలువురు ముదిరాజ్ గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

**సూర్య మంథని**



సంక్రాంతి పండగ సందర్భంగా మంథని మున్సిపల్ పరిధి శ్రీరాంనగర్ లో యూత్ కాంగ్రెస్ నాయకుడు కెక్కర్ల మారుతి గౌడ్, రిమ్మలపూడి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమ-సురేష్ రెడ్డి సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. సంక్రాంతి పండగ వైభవాన్ని చాటేలా ముగ్గులు వేసిన మహిళలను ఈ సందర్భంగా వారు అభినందించారు. ప్రథమ బహుమతి కె.శ్రీజ, ఎన్.స్రవంతి, ద్వితీయ బహుమతి దేవి, స్వరూప, తృతీయ బహుమతి వర్ష, లిపిక, కోహిత, జాహ్నవిల జట్లు గెలుపొందగా, వారికి బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నక్క నాగేంద్ర-శంకర్, మాజీ సర్పంచ్ వొడ్నాల శ్రీనివాస్, నాయకులు పేరవేన లింగయ్య, పెంటరి రాజు, ఆకుల శ్రీనివాస్, జాని, తదితరులు పాల్గొన్నారు.

**- పెద్దమ్మ తల్లి ఆలయంలో సింగిల్ విండో చైర్మన్ ప్రత్యేక పూజలు**



సంక్రాంతి పండగను పురస్కరించుకొని మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించే పెద్దమ్మ తల్లి పట్నాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివెళ్లి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నక్క నాగేంద్ర-శంకర్, నాయకులు పేరవేన లింగయ్య, కన్నెవేన కుమార్ యాదవ్, ఓదెలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో ఘనంగా భోగి సంబరాలు

**సూర్య-సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్ లో కౌన్సిలర్ అనుమాల అరుణ బాపురావు, ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగవల్లులు, హరిదాసు కీర్తనలతో తెలుగు ముంగిళ్లలో కళకళలాడాయి. గాంధీ విగ్రహం వద్ద భోగి మంటలను వెలిగించి పండగకు ప్రజలు సాదర స్వాగతం పలికారు హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు చిన్నారుల కోలాటాలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు, గాంధీ నగర్ కాలనీ వాసులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్ పూర్ మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలోని కళ్యాణ మండపంలో సోమవారం దనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవ మూర్తుల విగ్రహాలను అలంకరించి వేదిక పై ఆశీనులను చేసి కళ్యాణోత్సవాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా, సంప్రదాయబద్ధంగా మంత్రోశ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా రంగనాథ స్వామి ల కళ్యాణ విశేషాలను వేద పండితులు భక్తులకు ఆసక్తికరంగా వివరించారు. స్వామి వారి కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితులు భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు సముద్రాల వేణుగోపాల చార్యులు, శ్రీనివాస చార్యులు, రామానుజంలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**- రామగిరి మండలంలో...**

రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా గోదా కళ్యాణం వేడుకలు జరిగాయి. పూజారులు సౌమిత్రి కృష్ణమాచార్యులు ఘనంగా పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.శ్రీ గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా లద్నాపూర్ శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో పూజారి సముద్రాల శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కల్వచెర్ల గ్రామంలోని ప్రాచీన ఆలయం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సాగరాచార్యులు ఆధ్వర్యంలో వేణు ఆచార్యులు,రాజారాం పూజారుల సహకారంతో అంగరంగ వైభవంగా గోదాదేవి కల్యాణం కన్నుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కొలిపాక లక్ష్మి సత్తయ్య గారు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేపు బేగంపేట ఉర్స్ ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని పిర్ పహాడీ బాబా ఉర్సు ఉత్సవాలు బుధవారం నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం సాయంత్రం గంధం కార్యక్రమం జరగనుందని, అనంతరం ఉర్స్ ఉత్సవం రెండు రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు.

# హామీలపై నిలదీస్తే కేసులు పెడుతారా?

## - ప్రజాపాలన పేరుతో విధ్వంస పాలన నడుస్తోంది - ధర్మారం బి ఆర్ ఎస్ మండల శాఖ

సూర్య ధర్మారం



కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనా పేరుతో విధ్వంస పాలనా చేస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ ధర్మారం మండల నాయకులు ఆరోపించారు.సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు పుసుకూరు జితేందర్ రావు మాజీ సర్పంచ్ ధర్మారం,పాకాల రాజయ్య మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు, గుర్రం మోహన్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్. కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూయాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామ కృష్ణారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మాజీ శాసన సభ్యులు పైల్ల శేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసి పార్టీ కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం చేసి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ది మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చిత్ర పటాలను పగులగొట్టడం హేయమైన చర్యగా అభివర్ణించారు.అలాగే హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో పాటు,పార్టీ మారిన జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్‌ని ప్రశ్నించినందుకు సమావేశం నుంచి పోలీసులతో బయటకు పంపించి అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో విధ్వంస పాలన చేస్తున్నారని,హామీలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతూ ప్రతిపక్షాన్ని అనగ దొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.శ్రీరామ్ సాగర్ లో పుష్కలంగా నీరు ఉన్న సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కెసిఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్ళు ఎత్తిపోస్తే రైతులకు సాగునీరు అందేదని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభు త్వం చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతు భరోసా ఇవ్వలేదని,పూర్తి స్థాయి రుణమాఫీ చేయలేదన్నారు.ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ చేయాలని, రూ.15000 రైతు భరోసా ఇవ్వాలని, భూమి లేని నిరుపేదలకు రూ.12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం మాజీ ఎంపిటిసి తుమ్మల రాంబాబు, మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత, కాంపెల్లి చెంద్ర శేఖర్, ఐతే వెంకట్ స్వామి, కోమటిరెడ్డి మల్లా రెడ్డి, మాధవ రావు, ఆవుల వేణు, ఆవుల శ్రీనివాస్, దేవి, రాజా రాములు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆసరా లాంటిది సీఎం రిలీఫ్ ఫండ్

## - కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న నిరుపేదలందరికీ సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించడం కోసం స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్న సహకారంతో చింతకుంటలో దాదాపు 5 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను కమలాకర్ ఆదేశాలు మేరకు నేడు మాజీ కొత్తపల్లి మండల వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్, జిట్టవేణి లాస్య నరేష్ ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా భూక్యా తిరుపతి నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యానికి గురై వైద్యం కోసం అనేక కష్టాలు పడి అప్పులు చేసి తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లి వైద్యం చేయించుకుంటే ఆర్థిక పరిస్థితి ఏర్పడి అనేక ఇబ్బందులు అవుతున్న సందర్భంగా ప్రభుత్వమే వైద్యానికి అయిన ఖర్చులకు గాను కొంత సహాయాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగానే చింతకుంట గ్రామానికి మంజూరు కావడం జరిగిందని అన్నారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి, స్థానిక మాజీ మంత్రి గంగుల కమలాకర్ కి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి చింతకుంట గ్రామ ప్రజల వైపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో టిఆర్ఎస్ కొత్తపల్లి మండల యూత్ అధ్యక్షులు గుర్రాల జయప్రకాశ్ రెడ్డి నాయకులు చిన్న రాజు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక సహకార సంఘాల క్యాలండర్లను ఆవిష్కరించిన ఛైర్మెన్లు

సూర్య ధర్మారం



ధర్మారం మండలంలోని పత్తిపాక, మేడారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 2025 సంవత్సరం క్యాలండరును ఆవిష్కరించారు. అనంతరం ఛైర్మెన్ ముత్యాల బలరాం రెడ్డి మాట్లాడుతూ రైతులకు సరిపడా విత్తనాలు. ఎరువుల బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు. ఛైర్మెన్ నోముల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుబాటులో ఉంచామని అయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పసునూటి శ్రీనివాస్, సామం తుల రాయమల్లు డైరెక్టర్లు మెన్నేని వెంకటేశ్వర రావు,బద్దం రవీందర్ రెడ్డి,బద్దం లింగా రెడ్డి, నిమ్ము మల్లయ్య, భారత స్వామి, మోర కొమురయ్య, దీటీ శ్రీనివాస్, తమ్మడవేణి రాజయ్య, సాఇరి కుమార్, పాలమకుల తిరు పతి రెడ్డి, ఎలుక రాజయ్య, దేవి రమణ, సెక్రటరీలు రసూరి మల్లా రెడ్డి,తోర్తి బుచ్చయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లి పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

సూర్య కొత్తపల్లి



కొత్తపల్లి పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అను మల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాలలో సంక్రాంతి వెలుగులు నింపాలి

సూర్య కొత్తపల్లి



ప్రజల జీవితాలలో ఈ సంక్రాంతి వెలుగులు నింపాలని, అనుకున్న లక్ష్యాలు దిశగా ప్రతి ఒక్క రూ ముందుకు వెళ్లాలని ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మకర రాశిలో సూర్యుడు ప్రవేశంతో ప్రారంభమ య్యే ఉత్తర యానం పుణ్యకాలం అని ప్రజల జీవితాలలో ఈ సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంస్కృతి సాంప్రదాయాలు పరమలించే ఈ సంక్రాంతి ముగ్గులు గొబ్బెమ్మలతో ప్రతి ఇంట పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకోవాలని సూచించారు. పండుగ పూట పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆయన వెంట ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సూర్య హుజురాబాద్



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌పై దురుసుగా ప్రవర్తించినందుకు నిరసనగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను సోమవారం హుజురాబాద్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరి రాహుల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు కిరణ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ఆలేటి సుశీల, యేముల పుష్పలత, ఎండి. అఫ్జర్, బండ నవీన్, తౌసిఫ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా చిన్ననాటి స్నేహితులు

## - ఆర్థిక సాయం అందజేత

సూర్య, వీణవంక



స్నేహానికన్నా మిన్న లోకాన లేదురా అన్నట్లుగా ఈ రోజుల్లో సొంత అన్నదమ్ములే ఆపదలో ఆదుకునే పరిస్థితి లేదు. కానీ వారి స్నేహం అంటే ఇదేరా అంటూ వీణ వంక మండల కేంద్రంలోని స్నేహితులు నిరూపించారు. 1988-89 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతికి చెందిన తోటి మిత్రుడు రామస్వామి కుమారుడు సాద్విక్ డిసెంబర్ 15వ తేదీన కాగజ్ నగర్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. హైదరాబాద్ జేఎన్ పద్మావతి మల్టీస్పెషల్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. అతని పరిస్థితి తెలుసుకున్న తోటి మిత్రులందరూ కలిసి రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని హైదరాబాద్‌కు వెళ్లి అందజేసి మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించారు. సాద్విక్ తొందరగా కోలుకోవాలని భగవంతుడిని కోరుకుంటావని తెలిపారు.

# మాజీ ఎంపి మంద జగన్నాథంకు పలువురి నివాళి

సూర్య, హుజురాబాద్



తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎంపి మందా జగన్నాథం మృతి పట్ల సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఆయనకు ఘనంగా పలువురు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మౌనం పాటించి, ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రారపు రామచంద్రం, పొడిశెట్టి వెంకటరాజం, డాక్టర్ శేఖర్, వేల్పుల రత్నం, ఎంఎస్పి నాయకులు తునికి వసంత్, కట్కూరు రాజేందర్,వేల్పుల ప్రభాకర్,సందెల వెంకన్న, రామ్ రాజేశ్వర్, ఆకినపల్లి ప్రవీణ్,సిరికొండ సమ్మయ్య,లంకదాసరి కొమరయ్య పాల్గొన్నారు.

# ఇది ప్రజాపాలన కాదు పోలీసుల పాలన నడుస్తుంది

## - మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

సూర్య, గంగాధర



బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌ని నీది ఏ పార్టీ.. రాజీనామా చేసే దమ్ముందా? అంటూ నిలదీసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఏంటని, ఇది ప్రజాపాలన కాదు పోలీసుల పాలన అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ మాట్లాడినదంట్లో తప్పేముందని మండి పడ్డారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్ష పార్టీ కార్యాలయంపై దాడులు చేయడమేనా? యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు.ప్రశ్నిస్తే కేసులు పెట్టడమేనా అన్నారు.

# ముగిసిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు

సూర్య, వీణవంక



వీణవంక మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ హోరా హోరీగా జరిగాయి. మొదటి బహుమతి 10,000 రూపాయలు మల్లారెడ్డిపల్లి జట్టు కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతి వీణవంక సాధించింది.ఈ పోటీలలో సుమారు 25 జట్లు పాల్గొన్నాయి. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, ఇల్లంతకుంట మాజీ ఎంపిపి వెంకటేష్, సాగర్ రెడ్డి లు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు ముజ్జు, కర్రె నాని, క్రాంతి, శ్రీకాంత్, సంతు, పెద్దులు, శ్యామ్, పవన్, రాజు, రాము, ప్రశాంత్, సురేష్, అనిల్, హరీష్, అఖిల్, చందు, గణేష్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పలపల్లి లో ముగ్గుల పోటీలు

సూర్య, వీణవంక



ఎలవేణి కనకయ్య జ్ఞాపకార్థం మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గెలిచిన ఆడపడుచులకు వీణవంక ఎస్ఐ తోట తిరుపతి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మక్త గ్రామ కార్యదర్శి బండారి శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యులు గోపు తిరుపతి రెడ్డి, కనకయ్య కుమారులు ఎలవేణి సదయ్య, ఎలివేణి రమేష్, ముదిరాజ్ సొసైటీ ప్రెసిడెంట్ ఎలవేణి శ్యాంసుందర్, ఐలవేణి మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ పరువు తీస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**- హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజూరాబాద్**

ప్రజల చేత ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుందాగా వ్యవహరించ కుండా చిల్లర పనులు చేస్తు హుజురాబాద్ పరువు తీస్తున్నాడని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన దాడిని ఖండిస్తున్నట్లు, పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి చిల్లర పనులు ఏరోజు చేయలేదని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై గగ్గోలు పెట్టే ఎమ్మెల్యే తను ఏ పార్టీ నుంచి ఫిరాయించి బిఆర్ఎస్‌లో చేరాడో తెలుసుకోవాలని సూచించారు. సంవత్సరం గడుస్తున్నా కౌశిక్ రెడ్డికి అధికార మదం ఇంకా తగ్గలేదని, దమ్ముంటే హుజూరాబాద్ లో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. ఈ సవాల్ స్వీకరించి ఎమ్మెల్సీగా, విప్‌గా ఉన్న సమయంలో హుజురాబాద్ అభివృద్ధికి ఏం చేశారో, గడిచిన సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించి ఎన్నికలకు పోదామని తెలిపారు.



చనిపోతా అంటే ఓట్లు వేసినా హుజూరాబాద్ ప్రజల పరువు తీస్తున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో హుజూరాబాద్ నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత పరువు నిలబెట్టేలా వ్యవహరించారే తప్ప ఇలాంటి చిల్లర పనులు చేసి హుజూరాబాద్ పరువు తీయలేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రజా సమస్యల విని పించాల్సిన కౌశిక్ రెడ్డి అధికారులతో, నాయకులతో గొడవలు పెట్టుకుని హుజూరాబాద్‌కు రావాల్సిన నిధులను కూడా రాకుండా చేస్తున్నాడని, ఇలాంటి చర్యలు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సమర్థిస్తుందా..? అని ప్రశ్నించారు. హుజూరాబాద్ లో గతంలో చెప్పినట్లుగా చివరి ఆయకట్టు వరకు తాము సాగునీరు అందిస్తామని, దానికి కట్టుబడి ఉన్నామని, ఇటీవలే కౌశిక్ రెడ్డి సొంత మండలమైన వీణవంక ప్రజలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించామని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సోషల్ మీడియాలో హైప్ అవ్వడానికి కౌశిక్ రెడ్డి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని, కౌశిక్ రెడ్డి, కేటీఆర్, హరీష్ రావు కు డ్రైవరా, లేక హుజూరాబాద్ ప్రాంత ఎమ్మెల్యే నా అని ప్రశ్నించారు. కేటీఆర్, హరీష్ రావు ఇప్పటికైనా స్పందించి కౌశిక్ రెడ్డిని ఏదైనా మెంటల్ హాస్పిటల్‌లో చేర్పించాలని కోరారు. బేషరతుగా తక్షణమే ఎమ్మెల్యే సంజయ్‌కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# సమస్యలను పరిష్కరించాలని టీఎన్జీవో నాయకులకు వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక టీఎన్జీవోల సంఘం భవనంలో కరీంనగర్ జిల్లా వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌కు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు గౌరవ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డిని, THWO రాష్ట్ర అధ్యక్షుడు గౌస్ ఖాన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా గత మూడు రోజుల క్రితం తిమ్మాపూర్ మండలంలోని బాలికల వసతి గృహంలో కొంతమంది పిల్లలకు మధ్యాహ్నం పాఠశాలలో మిడ్ డే మీల్స్ భోజనం చేసి హాస్టల్‌కు వచ్చిన తర్వాత కడుపు నొప్పి, మోషన్స్ అవుతున్నాయని తెలియజేయగా హాస్టల్ వార్డెన్ పిల్లలకు మాత్రలు ఇచ్చి స్థానికంగా రాత్రి సమయంలో ఏదైనా ఇబ్బంది అవుతుందని ముందు జాగ్రత్తగా విద్యార్థుల క్షేమం కొరకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స చేయించడం జరిగింది. విద్యార్థులు క్షేమంగానే ఉన్నారు. స్థానికంగా PHC సిబ్బంది అందుబాటులో లేని కారణంగానే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. సకాలంలో స్పందించి చికిత్స చేయించడం జరిగింది. జరిగిన పరిణామంలో ఇద్దరు ఉద్యోగులను కొంతమంది ఆకతాయి వ్యక్తుల చేష్టలతో సస్పెండ్ చేయడం జరిగింది. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రాథమిక విచారణ చేసి అట్టి ఉద్యోగులను రివోక్ చేసి వారి జీవితాన్ని, వారి కుటుంబాన్ని కాపాడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గౌస్ హాష్మీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, జిల్లా నాయకులు మల్లు రాజేశ్వరరావు బోనాల రవి తిరుపతి రెడ్డి విజయ్ పాల్ రెడ్డి సత్యం శైలజ శారదా రేవా నర్సయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి పదే పదే మంత్రులపై, ఎమ్మెల్యేలపై

# దాడి చేయడానికి కేసీఆర్ ప్రోత్సహిస్తున్నట్టున్నారు

**- సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కౌశిక్ రెడ్డి పదే పదే మంత్రుల పై ఎమ్మెల్యేల పై దాడి చేయడం చూస్తే వెనకాల ఉండి ప్రతిపక్షనాయకుడు కేసీఆర్ ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టంగా అనుమానం కలుగుతోందని సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై కౌశిక్ రెడ్డి దాడి పథకం ప్రకారమే జరిగింది. పేదలను రైతులను, అన్ని



వర్గాలను ఈ ప్రభుత్వం ఆదుకుంటుంటే ఓర్వలేక వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్నారు. ఇటువంటి దాడులను ఇప్పటికైనా ఆపాలంటే దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్న కౌశిక్ రెడ్డితో పాటు దాడులను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న కేసీఆర్‌పై కూడా కేసు నమోదు చేయాల్సిందిగా టౌన్ ఏసిపి వెంకటస్వామికి ఫిర్యాదు చేశాము అని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పార్టీలు మారడం భాదయితే పథకం ప్రకారం దాడి చేయలేదు అని రుజువు చేసుకోవాలనుకుంటే కేసీఆర్ దగ్గరికి వెళ్లి 2018లో 88 మంది ఎమ్మెల్యేలు గెలిచినప్పటికి 15 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎందుకు చేర్చుకున్నావని, దళితుడు మల్లు బట్టి విక్రమార్క సిఎల్పి లీడర్‌గా ఉంటే ఎందుకు ప్రతి పక్ష హోదా లేకుండా చేశావని ప్రజలకు తెలిసేలా మీడియా ప్రతినిధుల ముందు నిలదీయాలని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ మళ్లీ డ్రామాలు మొదలుపెట్టింది

**- బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ డ్రామాలు మొదలుపెట్టిందని, స్కీంలను అమలు చేస్తామని ప్రజలను మళ్లీ మోసం చేసే ప్రయత్నం చేస్తుందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ధూబాల శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నాడు అడ్డగోలు హామీలు ఇచ్చిందని, 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని నమ్మించి గద్దెనెక్కిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలల్లో ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేకపోయిందన్నారు. యాడాది కాలంగా స్కీంలను, ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా దాటవేత ధోరణి అవలంబిస్తుందన్నారు. ఆశతో ఎదురుచూసిన ప్రజలకు కాంగ్రెస్



ప్రభుత్వ పాలనలో తీవ్ర నిరాశకు గురయ్యారని, ప్రస్తుతం ప్రజలంతా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ కొత్త నాటకం మొదలుపెట్టిందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థలను దృష్టిలో ఉంచుకొని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇతర హామీలపై ప్రకటనలు చేస్తుందన్నారు. ఏడాది కాలంగా ప్రజలతో ఆటలాడుకుంటూ హామీలపై కాలయా పనిచేసిన ప్రభుత్వం నేడు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని స్కీంలను అమలు చేయడానికి డ్రామాలు మొదలుపెట్టిందని, ప్రజలంతా దీన్ని గమనించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ దగుల్బాజీ రాజకీయాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## వైశ్య భవన్‌లో ఆటపాట సంక్రాంతి సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా ఆర్య వైశ్య యువజన సంఘం మరియు మహిళా సంఘం ఆధ్వర్యంలో వైశ్య భవన్ లో ఆటపాట సంక్రాంతి సంబరాలు, ఎన్నో బహుమతుల ప్రధానం, భోగిమంటల కార్యక్రమం చాలా ఉల్లాసంగా అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కన్న కృష్ణ వైశ్య సేవా కేంద్ర అధ్యక్షులు చిదుర సురేష్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఛైర్మన్ చిట్టి మల్ల శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షులు జీడిగే సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆకుల మెహర్, కోశాధికారి అమరేందర్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు చక్కిలం స్వప్న, కార్యవర్గ సభ్యులు వైశ్య సేవ కేంద్రం డైరెక్టర్లు జిల్లా సంఘం వివిధ సంఘాల అధ్యక్షులు పెద్దలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## వృద్దులకు బ్లాంకెట్లు పంపిణీ చేసిన జక్కుల దామోదర్ రావు

**సూర్య ధర్మారం**



స్వంత ఊరిలో చలికి వణుకుతున్న నిరుపేద వృద్దులను చూసి చలించిన ధర్మారం మండలం రచ్చపెల్లి గ్రామానికి చెందిన జక్కుల దామోదర్ మాజీ కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ సోమవారం రోజున రచ్చపెల్లి రామయ్య పల్లి గ్రామాలకు చెందిన నిరుపేద వృద్దులకు బ్లాంకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామోదర్ రావు మాట్లాడుతూ ఇటువంటి సేవ కార్యక్రమాలు మరిన్ని చేస్తామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లాల మల్లయ్య, పల్లె శ్రీనివాస్, నారా మహేందర్, గాలి పెల్లి నరసయ్య, సందనవేణి తిరుపతి, కత్తెరసాల రాజన్న, తాళ్ల పెల్లి రాజేశం, భీమారం శ్రీనివాస్, అడ్డూరి మల్లేష్, గూడెపు అఖిల్, బుర్ర తిరుపతి, తమ్మన వేణి మల్లేష్, కొమ్ము మల్లేష్, ఒల్లాల సతీష్, కొమ్ము అజయ్, పెరిక లచ్చయ్య, కాంపెల్లి రాజేశం, చొప్పదండి సతీష్, పెరిక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతీ పౌర్ణమి యజ్ఞం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగరంలోని స్థానిక సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పౌర్ణమి సందర్భంగా సరస్వతీ మహా యజ్ఞం ఘనంగా జరిగింది. ఈ క్రతువులో డా.ఎలగందుల శ్రీనివాస్ (వాసుదేవ హాస్పిటల్), కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, శ్రీ సముద్రాల రాజమౌళి- ప్రణీత రాణి యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞంగావించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, సుమారు అరవై మంది పాఠశాల మహిళా, పురుష అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## తిమ్మాపూర్ లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్ఐ

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ గ్రామపంచాయతీ యువతీ, యువకులను క్రీడల్లో ప్రోత్సహించడం కోసం తిమ్మాపూర్ ప్రీమియర్ లీగ్ (TPL) క్రికెట్ పోటీలను ఎల్ఎండి ఎస్ఐ తాండ్ర వివేక్ ప్రారంభించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో కీర్తిశేషులు మాతంగి కాంతమ్మ, మల్లయ్య స్మారకార్థం స్థానిక పోచమ్మ టెంపుల్ గ్రౌండ్లో మాతంగి శంకర్ నిర్వహించారు. క్రికెట్ పోటీలను ఎల్ఎండి సబ్ ఇన్స్పెక్టర్ తాండ్ర వివేక్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగ్యులర్‌గా ఆటలు ఆడడం వలన మానసిక ఉల్లాసం, దేహాదారుఢ్యంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. ఈ పోటీలు రెండు రోజుల పాటు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుండ్ర రాజయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు పోలు రాము, రమేష్, ఆర్గనైజర్లు బొర్ర వంశీ, చిలుకూరు అనిల్, పోతురాజు దేవేందర్‌లతో పాటు టోర్నమెంట్ లో పాల్గొన్న ఆరు టీంలో కెప్టెన్లు ఇతర క్రీడాకారులు ప్రజలు పాల్గొన్నారు.

## సుఖసంతోషాలతో ప్రజలు పండుగలను జరుపుకోవాలి

**సూర్య కొత్తపల్లి**

సుఖ సంతోషాలతో ప్రజలు సంక్రాంతి పండుగను జరుపుకోవాలని రేకుర్తిలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు లెంకల సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ దేవుని కృప కటాక్షాలు ఉండాలని పేర్కొన్నారు.

## కళ తప్పుతున్న సంక్రాంతి...

# కానరాని డూ.. డూ.. బసవన్న

### -అరుదుగా కనిపిస్తున్న గంగిరెద్దుల విన్యాసాలు... - ఆదరణ లేక కళాకారుల వలస బాట - పెరిగిపోతున్న పట్టణ సంస్కృతి

**సూర్య, మెట్‌పల్లి**

దూ.. దూ బసవన్న.. ఇటు రారా. అమ్మగారికి దండం పెట్టు.. అయ్యగారికి దండం పెట్టు.. మన ఎల్లన్నకు దండం పెట్టు అంటూ గంగిరెద్దులాట మన సంస్కృతిలో ఓ భాగం. సంక్రాంతి పండుగ వచ్చిందంటే పల్లెలన్నీ సందడిగా మారేవి. గంగిరెద్దుల సందడి, దూ.. దూ బసవన్నల విన్యాసాలతో గ్రామాలు సందడిగా దర్శనమిచ్చేవి. కానీ నేడు ఆ సరదా పాటలతో గంగిరెద్దులను ఆడించి ప్రజలను సంతోషపెట్టే మేళగాళ్లు, కళాకారులు కనుమరుగౌతున్నారు.ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన ఈ సాంప్రదాయం.. ప్రస్తుతం అరుదుగా, కనిపిస్తోంది. గంగిరెద్దులను ఆడించే కుటుంబాలు ఇతర ఉపాధిని వెతుక్కోవడంతో క్రమంగా ఈ సంప్రదాయం కనుమరుగౌతోంది. వాస్తవానికి గంగిరెద్దుల ఆట అనేది ఒక జానపద కళారూపం. ఇది ప్రాచీనమైనది. కానీ వాటిని ఆడించే కళాకారుల జీవితాలు చీకటిమయమయ్యాయి. ప్రత్యేకించి పట్టణీకరణ గంగిరెద్దుల విన్యాసాలపై తీవ్ర ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదు. భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు, మానవుని జీవన విధానంతో పాటు పశు సంపదకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఆవును గోమాతగా భావిస్తే.. ఎద్దును నందీశ్వరుడిగా పూజిస్తారు. ఆ పాడి పశువులే ప్రధాన పాత్రధారులయ్యే జానపద గంగిరెద్దులాట. అది మన సంస్కృతిలోనూ భాగమైంది. పూర్వ కాలం నుంచి మనుగడలో ఉన్న ఈ కళ పల్లె వాసులతో పాటు పట్టణ వాసులనూ అలరించేది.

**సంస్కృతి సాంప్రదాయాల పండుగ...**

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. సంస్కృతీ, సాంప్రదాయానికి అద్దం పట్టే పండుగ సంక్రాంతి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికందే సమయంలో ఈ పండుగ రావడంతో గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల కళ్లల్లో ఆనందం వెల్లువిరిసేది. గంగిరెద్దుల ఆటలు సంక్రాంతి పండుగకే ప్రత్యేకమని చెప్పొచ్చు. అయ్యగారికి దండం పెట్టు.. అమ్మగారికి దండం పెట్టు.. అంటూ చెప్పే యజమాని సూచనలకు అనుగుణంగా తల ఊపే బసవన్నలు కొత్త వస్త్రాల అలంకరణతో ఆకట్టుకుంటాయి. ప్రస్తుతం ఈ సాంప్రదాయం చాలా అరుదుగా కన్పిస్తోంది. వ్యవసాయానికి దన్నుగా ఉండే బసవన్నలు లేకపోవడమే నేడు. ఈ పరిస్థితికి కారణమని రైతులు చెబుతున్నారు. పండగ నెల వచ్చిందంటే బసవన్నలు గ్రామాల్లో తిరుగుతూ సందడి చేయడం పరిపాటి. సంక్రాంతికి కొన్ని చోట్ల ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుంటారు. గ్రామ నడిబొడ్డున ఆడించి ప్రజలను ఆనందింపజేసేవారు. ఇలాంటి గంగిరెద్దుల ఆటకు ఎంతో చరిత్ర ఉంది. ఒకప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ ప్రాంతాల నుంచి గంగిరెద్దులను ఆడించేవారు. నేడు వారు కూడా కన్పించడంలేదు. ఇప్పుడు ఎక్కడో ఓ చోట మాత్రమే కన్పిస్తున్నారు.



**ఆకట్టుకునే అలంకరణ....**

గంగిరెద్దుల అలంకరణ ఆకట్టుకునేలా ఉంటుంది. ఉన్నంతలో అందంగా తీర్చి దిద్దుతారు. బట్టలను బొంతలుగా కుట్టి వాటికి అద్దాలు పొదుగుతారు. మరింత ఆకర్షణ కోసం చెమ్కీ దండలు జత చేసి, మూపురం నుంచి తోక వరకు కప్పుతారు. ముఖం దగ్గర బసవన్నా రంగుల తోలు కుచ్చు, మూతికి తోలుతో కుట్టిన శిఖమారు కడతారు. కాళ్లకు గజ్జెలు, మెడలో గంటలు కట్టి బసవన్నను అలంకరిస్తారు. అయితే వీరికి పోటీకి ఆడించే కళాకారులూ ప్రత్యేకంగా ముస్తాబౌతారు. నెత్తిన రంగుల తలగుడ్డ, మూతిమీద కోరమీసాలు, చెవులకు కమ్మల జోడు, పాత కోటు, చేతికి వెండి మురుగులు పంచె ధరించి ఆకర్షణీయంగా కన్పిస్తారు. సన్నాయి. బూర, డోలు, చేతిలో చిన్న కంచు గంప పట్టుకుని ప్రదర్శనలిస్తారు. ఆటతో పాటు గాత్రంతోనూ వినోదాన్ని పంచుతారు.



**ఆడిస్తూ.. ఆశీర్వదిస్తూ**

సంక్రాంతి పర్వదినాల్లో ఇంటింటికీ తిరుగుతూ గంగిరెద్దులను ఆడిస్తారు. తమ ఇంటికొచ్చిన గంగిరెద్దును సాక్షాత్తు నందీశ్వరుడి స్వరూపంగా భావించి ఇంటి వాళ్లు హారతి పట్టి పూజిస్తారు. దూ.. దూ బసవన్న.. రారా బసవన్నా.. అనగానే ఎద్దులు ముందుకు వస్తాయి. అమ్మవారికి దండం పెట్టు.. అయ్యగారికి దండం పెట్టు అనగానే ముందరి కాలెత్తి సలాం చేస్తాయి. అయ్యగారికి శుభం కలుగుతుందా?, తలపెట్టబోయే కార్యం సఫలమౌతుందా? అనగానే గంగిరెద్దులు తలాడించడాన్ని శుభ సూచకంగా, నందీశ్వరుడి దీవెనగా భావిస్తారు. అలాగే ముందు కాళ్లను ఛాతీమీద పెట్టుకుని ఆడిస్తారు. ఇంటిల్లిపాదిని తమదైన శైలిలో పొగుడుతూ.. ఆశీర్వచనాలివ్వడం చేస్తుంటారు.

**యంత్రాల రాకతో తగ్గిన పశు సంపద**

కాలానికనుగుణంగా పెరుగుతోన్న సాంకేతిక పరిజ్ఞానంతో.. సమాజంలో యంత్రాల రాకతో పశు సంపద క్రమంగా తగ్గుతూ వస్తోంది. పంటలు సాగు చేసిన నాటి నుంచి పంటలు చేతికొచ్చే వరకు యంత్రాలను ఉపయోగిస్తు న్నారు. గతంలో ఎద్దులతోనే వ్యవసాయ పనులు చేసేవారు. రైతులు పొలానికి వెళ్లాలన్నా, పొలం దున్నాలన్నా, ధాన్యం ఇంటికి చేర్చాలన్నా ఎద్దులను వినియోగించేవారు. యంత్రాలు రావడంతో తక్కువ సమయంలో ఎక్కువ పని చేసేందుకు వీలుగా చాలా మంది ఎద్దులను వదిలేసి యంత్రాలతో పని చేస్తున్నారు. ఫలి తంగా ఎద్దులు కేవలం తిరునాళ్లు, పండుగల సందర్భంగా నిర్వహించే ఎద్దుల బండలాగుడు పోటీల్లో మాత్రమే కన్పిస్తున్నాయి. యంత్రాలను కొనుగోలు చేసే శక్తి సామర్థ్యాలు లేని చిన్న సన్నకారు రైతులు. ఎద్దులతో నెట్టుకొస్తున్నారు.

# అంబేద్కర్ పై మమకారంతో 'లింగన్న' సేవ

### -విగ్రహం వద్ద చెత్తా చెదారం స్వచ్ఛందంగా తొలగింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతినిత్యం స్వచ్ఛందంగా గత కొంత కాలంగా మండల కేంద్రంలోని రాంనగర్ కు చెందిన మాదాసు లింగయ్య సేవ చేస్తున్నారు. ఆ. అంబేద్కరుడిపై ఉన్న అభిమానం.. మమకారంతో.. ప్రతి నిత్యం అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో గల గడ్డి పెంపుదల కోసం నీళ్లు పట్టడం తో పాటు అందులో పెరిగే కలుపు మొక్కలను తొలగిస్తూ... తనకు అంబేద్కర్ పై ఉన్న అభిమానాన్ని చాటుకుంటున్నాడు. అతను పేదరికంలో ఉన్న.. తన జీవనోపాధి కోసం కూలి పని చేస్తూ. కుటుంబాన్ని పోషించుకుంటూ.. జీవన ప్రయాణం సాగిస్తున్నాడు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో జనంలో ఒక్కడిగా పాల్గొంటూనే ఉంటాడు. వక్తల మాదిరిగా పెద్ద పెద్ద ఉపాన్యాసాలు అతను ఇవ్వక పోయిన.. కానీ అతను తన అభిమానాన్ని మాత్రం అంబేద్కర్ పై తన సేవతో చాటుతున్నాడు. అనూహ్య రీతిలో సోమవారం మాదాసు లింగయ్య అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో గల గరికలో కలుపు మొక్కలను తీసివేస్తూ.. ఆ గరికకు నీళ్లు పడుతూ కనిపించాడు. ఈ క్రమంలో అతన్ని పలకరించగా.. ఈ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో పని చేయమని ఎవరైనా చెప్పారా.. కూలికి పని చేస్తున్నావా అని ప్రశ్నించగా.. అతను ఏమన్నాడంటే.. నేను ప్రతి నిత్యం వాకింగ్ కు వెళ్లే సమయంలో ప్రతి నిత్యం అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో గరిక తో పాటు మొక్కలకు నీరు పడుతుంటాను, అలాగే ఇందులో పెరిగే కలుపు మొక్కలను కూడా తొలగిస్తుంటాను అని వెల్లడించారు. ఈ విషయం విని అక్కడ ఉన్నవారు హ్యాట్సాఫ్.. మాదాసు లింగన్న అంటూ కితాబు ఇచ్చారు.



## ఉరి వేసుకుని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి దొమ్మటి ప్రసన్నకుమార్ (17) సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్ తెలిపారు. కునారం గ్రామానికి చెందిన దొమ్మటి రాజేందర్ కుమారుడు దొమ్మటి ప్రసన్నకుమార్ హన్మకొండలోని ప్రైవేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు, ఇంటర్మీడియట్ చదువు కోసం అనుమకొండలోని హాస్టల్లో ఉండాలని తండ్రి మందలించడంతో ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ప్రసన్న కుమార్ తండ్రి రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ వివరించారు. మృతుని కుటుంబ సభ్యులను మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ సర్పంచ్ దొంకెన విజయ మొగిలి లు పరామర్శించారు.

## మాజీ ప్రెస్ అకాడమి ఛైర్మన్ ను సన్మానించిన జిల్లా అధ్యక్షుడు

**సూర్య, వీణవంక**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల సాధికారిత కోసం, అలాగే బలహీన వర్గాల హక్కుల కోసం తన కలం రాతలతో ప్రభుత్వాలను కదిలించిన రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, టియుడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి లను జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సోమవారం వీణవంక మండల కేంద్రములోని తన కార్యాలయంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ఈ నెల 18న రెండు ఐ.ఎఫ్.టి.యు ల విలీన సభ ను జయప్రదం చేయండి

### - ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



8వ కాలనీ లో ఐఎఫ్టీయూ విలీన సభ విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ సోమవారం చేయడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైక్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్ పాల్గొని మాట్లాడుతూ... నిర్దిష్ట రాజకీయ లక్ష్యం కలిగిన స్పష్టమైన విధానాలతో బలమైన విప్లవ కార్మికోద్యమ నిర్మాణం విస్తరణకై ఐ ఎఫ్ టీ యు కృషి చేసిందన్నారు.ఈ క్రమంలో కార్మికుల సమస్యలపై సుదీర్ఘ ఉద్యమాలు నడిపిందని, చారిత్రక పోరాటాలు చేసిందని, అనేక విజయాలు సాధించిందని, త్యాగ పూరిత సంస్థగా ఎదుగుతూ అశేష కార్మికుల అభిమానం పొందేందని ఐ ఎఫ్ టి యు కార్మిక వర్గం లో బలమైన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు. నాలుగు దశాబ్దాలుగా కార్మికులకు నాయకత్వం వహిస్తూ బలమైన విప్లవ కార్మికోద్యమం నిర్మాణానికి కృషి చేసిందన్నారు. ఈ క్రమంలో జనవరి 18న కొత్తగూడెంలో రెండు ఐ ఎఫ్ టి యు విప్లవ సంస్థలు ఐక్యత సభను నిర్వహిస్తున్న సందర్భంగా అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.సామి, కే. రాజేశ్వరి, ఆర్.మదనమ్మ, అక్క పాక రాయమల్లు, జి.కొమరమ్మ, ఏ.నరేష్, రాణి, లక్ష్మి, రజిత, పాల్గొన్నారు.

## కొత్తపల్లి బిజెపి మండల అధ్యక్షుడిగా కుంట తిరుపతి

**సూర్య, కొత్తపల్లి**



కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామానికి చెందిన కుంట తిరుపతిని మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుంట తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నన్ను మండల అధ్యక్షుడిగా నియమించడానికి కృషి చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ,కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కి, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, బాస సత్యనారాయణ రావు, కోమల ఆంజనేయులు, కన్నబోయిన ఓదెలు యాదవ్, కడార్ల రతన్ కుమార్, మండల నాయకులకు, కార్యకర్తల కు ధన్యవాదాలు తెలిపారు. కొత్తపల్లి మండలంలో బిజెపి పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ కార్యకర్తలను నాయకులను కలుపుకొని తన శాయ శక్తులు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర హోం శాఖ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కి నమ్మిన బంటుగా ఉన్న కుంట తిరుపతి పార్టీ కోసం నిరంతరం పని చేస్తున్నాడు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు యువత సిద్ధంగా ఉండాలని, స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా కృషి చేస్తానని తెలిపారు.మండల అధ్యక్షుడిగా నియామకమైన సందర్భంగా పలువురు బిజెపి పార్టీ కార్యకర్తలు,నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియచేస్తున్నారు.

# కమనీయం రమణీయం గోదా రంగనాథుల కళ్యాణం

**- వేణుగోపాల స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం**

**- అన్నదానం నిర్వహించిన ఆలయ కమిటీ**

**సూర్య, జూలపల్లి**

మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం శ్రీ గోదారంగనాయకుల స్వామి కళ్యాణం వేదపండితుల మంత్రోచ్చరణలు,మంగళ వాయిద్యాల మధ్య అంగరంగా వైభవంగా నిర్వహించారు. ముత్యాల పెళ్లి పందిరిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పెళ్లి పీటలపై స్వామి, అమ్మవారికి నూతన వస్త్రాలను అలంకరించి,నెత్తిన జీలకర బెల్లం పెట్టి,పూలమాలలు వేసి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు రంగనాథ్ కల్యాణ తంతు నిర్వహించగా, కళ్యాణం వీక్షించేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రీ రంగనాథునికి తన జీవితాన్ని అర్పించిన మహాభక్తురాలు గోదాదేవి అని, ఏటా ధనుర్మా సంలో 30 రోజులపాటు సాగే శ్రీ ఆండాళ్ అమ్మవారి తిరుప్పావై పాశురాల పఠనం అనంతరం గోదాదేవికల్యాణంతో ధనుర్మాసవ్రతం ముగుస్తుందని పండితులు తెలిపారు. అనంతరం భక్తులు స్వామి వారికి మొక్కులు సమర్పించి,తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు.మండల ఉన్న పురాతన వేణుగోపాల స్వామి ఆలయం గతంలో ఆదరణకు నోచుకోక కేవలం సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే నామమాత్రంగా షావా కార్యక్రమం నిర్వహించేవారు.1998 సంవత్సరంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీ సభ్యులు 1999 నుండి ఇప్పటివరకు 27 సంవత్సరాలుగా నిరంతరంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వికాస తరంగిణి సభ్యులు మాట్లాడుతూ విశిష్ట చరిత్ర కలిగిన అరుదుగా ఉండే వేణుగోపాలస్వామి ఆలయం గ్రామంలో ఉండడం గ్రామ ప్రజల



పూర్వజన్మ సుకృతమని నూతన ఆలయ నిర్మాణం కొరకు ప్రజా ప్రతినిధులు, భక్తులు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్,సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య,తాజా మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహం, మాజీ ఉప సర్పంచ్ కొప్పుల మహేష్,నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్,మేరుగు కనకయ్య,రమేష్,గంగిపెల్లి రవి,గుడిపాటి వినీల్ కుమార్, మల్లెత్తుల కొమురయ్య,తుమ్మ రాజు,తమ్మడవేన మల్లేశం,వైద్య ఆంజనేయులు,బండి స్వామి,కోడూరి నాగరాజు,నాగుల అన్వేష్,కోడూరి శ్రీధర్,భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం నిజామాబాద్ మార్కె ట్ కమిటీకి చైర్మన్‌గా ఎన్నికైన కచ్చకాయల ఎల్లయ్య ను సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగిడి బాపురెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్కెట్ డైరెక్టర్ వెంగలి వెంకన్న,గ్రామశాఖ అధ్యక్షుడు అతికం శ్రీనివాస్ గౌడ్,అసరి అంజయ్య,జాప నాగయ్య పాల్గొన్నారు.


## శ్రీ గోదా రంగనాథుల సేవలో ప్రభుత్వ విప్ ఆది

**సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గోదా రంగనాథుల స్వామి వారి కళ్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ప్రభుత్వ విప్‌కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మత సామరస్యానికి ప్రతీకగా ముజీబ్ భాయ్ కి అయ్యప్ప స్వాములు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నా పూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం కలవచర్ల చెందిన బాబా మోటార్స్ యజమాని ఎండి ముజీబ్ భాయి ని స్థానిక మాజీ ఎంపీటీసీ, అయ్యప్ప భక్తుడు ధర్ముల రాజా సంపత్ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా సన్మానించారు. మతసామరస్యానికి ప్రతీకగా ముజీబ్ తనకు తోచిన విధంగా అయ్యప్ప, హనుమాన్, శివ భక్తులుకు, ఇతర భక్తులకు అన్న ప్రసాద వితరణకు నిధులు సహకరిస్తాడు. ఇదే క్రమంలో అయ్యప్ప స్వాములు ఇరుముడికి ఆయన హాజరు కాగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్, కాపురబోయిన భాస్కర్, మండల బీజేవైఎం అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, స్థానికులు వేగోళపు మల్లయ్య, సందవేణ కుమార్, దామెర శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్, కొండు వేణు మాధవ్, దర్ముల సాయి చరణ్, చిదురాల శివ శంకర వరప్రసాద్, మహేష్, బాద్రపు రంగయ్య, రాజన్న, మణిదీప్ ముక్కెర, మేకల రమేష్, బైన సతీష్, సుంక మధుకర్, సోమేశ్, కార్తీక్, గుండయ్య ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులకు క్రిటికల్ మినరల్స్ పై ఆస్ట్రేలియా ప్రొఫెసర్ చే సదస్సు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ జీఎం కార్యాలయంలో విజ్ఞాన దినోత్సవం నిర్వహణను దృష్టిలో ఉంచుకుని సోమవారం ఆస్ట్రేలియా దేశం లోని మెల్బోర్న్ పట్టణంలో గల మోనాష్ విశ్వవిద్యాలయం కి చెందిన ప్రొఫెసర్ మోహన్ యెలిశెట్టి సదస్సు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రిటికల్ మినరల్స్, ఇండియన్ మినరల్స్, ఓపెన్ కాస్ట్ మైన్ రిహాబిలిటేషన్‌లో సింగరేణి వరల్డ్ బెస్ట్ ప్రాక్టీసెస్ అవకాశం పై ఆర్జీ రీజియన్ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. క్లిష్టమైన ఖనిజాల ప్రపంచ దృశ్యం, భారతీయ దృశ్యం, ఓపెన్ కాస్ట్ గని పునరావాసాల్లో సింగరేణి ప్రపంచ ఉత్తమ విధానాలకు అవకాశం అనే అంశంపై ప్రొఫెసర్ వివరించారు. ఈ సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు, ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్, జీఎం రెస్క్యూ కె.శ్రీనివాస్ రెడ్డి, అన్ని ఏరియాల ఏజీఎంలు, ఎస్ఓటు జీఎంలు, ప్రాజెక్టు అధికారులు,రక్షణ అధికారులు, ఏజెంట్లు, మేనేజర్లు, ఏంవిటిసి మేనేజర్లు మరియు పర్యావరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటుకం మృత్యుంజయంచే ఆవిష్కరణ**

**సూర్య, గంభీరావుపేట**

తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం,కాకా అభిమానుల సంఘం 2025 నూతన సంవత్సరాది క్యాలెండర్ ను ముఖ్య అతిథులు గా పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం పంతులుతో కలిసి తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం కాకా అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కమలాకర్, గంభీరావుపేట సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి సోమవారం మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే



కటుకం మృత్యుంజయం మాట్లాడుతూ భోగి మకర సంక్రాంతి 2025 నూతన సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. షెడ్యూలు తెగల సంక్షేమ సంఘం కాక అభిమానుల సంఘం స్థాపించి దానికి గత తొమ్మిది సంవత్సరాలుగా అధ్యక్షులు గా మేకల కమలాకర్ పనిచేస్తూ ప్రతి సంవత్సరం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కాకా స్పూర్తితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపించిన బాటలో దళితుల సంక్షేమం కోసం శాంతియుత బాటలో అందరిని సమీకరించి పోరాటాలు చేసి దళితుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి, జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ మంగ కిరణ్, జిల్లా నాయకులు ఎగదండి స్వామి నర్మాల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు మల్యాల రాజవీర్ మండల అధ్యక్షులు లక్కం బాబు గన్నె నాగరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్ బరిగేల అభిలాష్ దోసల వికాస్ బాబు తోడేటి సుదర్శన్ బరిగేల నవీన్ దోసల శంకర్ ఏడ బోయిన అనిల్ లక్కం నాంపల్లి తుమ్మల మల్లయ్య బరిగెల మహేష్ పిట్ల శ్రీధర్ శేరిపెల్లి భానుచందర్ మేడిపల్లి కిరణ్ ఎగదండి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీగోదాదేవి రంగనాయకుల కళ్యాణం.

**- పల్లకిలో ఉత్సవమూర్తులతో గ్రామంలో ఊరేగింపు.**

**- భక్తులకు మహా అన్న ప్రసాదం ఏర్పాటు..**

**సూర్య, చిగురుమామిడి**



మండలంలోని సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీగోదాదేవి రంగనా యకుల కళ్యాణ మహోత్సవం పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య అర్చకుల వేద మంత్రోత్సవాల మధ్య ఆలయ అధికారులు వైభవంగా నిర్వహించారు. అర్చకులు శేషం నరసింహా చార్యులు,శేషం నవీనచార్యులు ఆలయంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి ప్రతిమలను అందంగా పూలమాలలతో అలంకరించి కళ్యాణానికి ముస్తాబు చేశారు .ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకరించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయంలో మహా అన్నప్రసాదం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిం చారు.అనంతరం కోలాట బృందంతో ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగిం చారు.ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య, జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత శ్రీనివాస్, ఆలయ డైరెక్టర్లు గందె రాజయ్య,పూల లచ్చిరెడ్డి,బంక గట్టుమల్లు యాదవ్,దుబాల శ్రీనివాస్,బూర వీరేశంలు కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో కూతురు విద్యాన్ రెడ్డి, శ్రీరామోజు కృష్ణమా చారి,బొల్లబత్తిని మహేష్,బొల్లబత్తిని రాజు,బొల్లబత్తిని వెంకటేష్, బొల్లబత్తిని సంపత్, బొల్లబత్తిని దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం

**సూర్య, తంగళ్లపల్లి**



ధనుర్మాసంలో ప్రతిరోజు విష్ణు ఆలయాలలో గోదాదేవి వ్రతాచారణ చేసి తిరుప్పావై చదువుతారు.గోదాదేవి శ్రీ విష్ణు చిత్తులకు పూల తోటలో లభించింది.గోదాదేవిని విష్ణుచిత్తులు చాలా అల్లారుముద్దుగా పెంచుకుం టారు. యుక్త వయసుకు వచ్చిన తర్వాత గోదాదేవి శ్రీరంగనాథుడిని తన పతిగా పొందాలని తలచింది.విష్ణుచిత్తుల వారు ప్రతిరోజు స్వామివారికి పూలమాలలు అలంకరణగా తీసుకొని వెళ్లేవారు అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపించ సాగింది.ఓ రోజు ఈ రహస్యం తండ్రి అయిన విష్ణుచిత్తుల వారికి తెలిసి చాలా దుఃఖించి స్వామివారికి మాల ధారణ కావించరు,దాంతో స్వామి మోహం చిన్నబోతు ఒది దీనికి అంతటికి తన కుమార్తె తప్పిదమే కారణమని చాలా బాధపడు తుంటే,స్వామి వారు విష్ణుచిత్తులతో అదేమీ లేదని అంతేకాకుండా ప్రతిరోజు తనకు గోదాదేవి ధరించిన మాలధారనే కావాలని ఆదేశిస్తారు. దానితో విష్ణుచిత్తుల వారు అలాగే చేస్తారు.తరువాత గోదాదేవి తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావు వ్రతాచరణ చేస్తారు.ఆతర్వాత స్వామివారి ఆదేశానుసారం గోదాదేవికి రంగనాథ స్వామి వారికి వివాహం జరుగుతుంది. వివాహానంతరం గోదాదేవి ఆచిద్విలాసునిలో లీనమవుతుంది. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ లో ధనుర్మాసం 29వ రోజున వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి రంగనాయకుని వివాహాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో మచ్చ శ్రీనివాస్,రాపల్లి ఆనందం గజబింకర్ రాజన్న,మచ్చ ఆంజనేయులు,బత్తిని మల్లేశం భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.